# Eenadu

## వ్యవసాయ విస్తరణాధికారుల పోస్టులు భర్తీ చేయాలి!

**ఈనాడు, హైదరాబాద్:** ఆంధ్రప్రదేశ్‌లో ఖాళీగా ఉన్న 400 వ్యవసాయ విస్తరణాధికారుల పోస్టులను వెంటనే భర్తీ చేయాలని ఏపీ వ్యవసాయ విస్తరణ అధికారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎన్‌కేవీ సుబ్రహ్మణ్యం ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. శాశ్వత ప్రాతిపదికన ప్రతి 1,500 హెక్టార్లకు ఒక విస్తరణాధికారి ఉంటే బాగుంటుందని శుక్రవారం ఒక ప్రకటనలో ఆయన అభిప్రాయపడ్డారు.